# దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను

## (He Gave Them a Right to Become Children of God)

యోహాను 1:12-13. "ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని అతడు దేవుని రాజ్యమును చూడలేడు." యోహాను 3:3

| | | |
|---|---|---|
| **సాతాను యొక్క చీకటి రాజ్యములోని ప్రజలకు ప్రకటింపబడిన సందే** శము. అపొ. కార్య. 26:18 | యేసుక్రీస్తునందలి విశ్వాసము. అపొ. కార్య. 20:20, 21 | మారుమనస్సు. అపొ. కార్య. 17:30 |
| మీరు సిలువ వేసిన ఈ యేసే ప్రభువు, క్రీస్తు. అపొ.కార్య. 2: 36-38 | సహోదరులారా, మేమేమి చేతుము? అపొ. కార్య. 2:37 | **మారుమనస్సు పొందుడి** >>>>>> |
| మీ పాపములు తుడిచి వేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి. అపొ. కార్య. 3:20 | | **మారుమనస్సు పొంది** దేవుని వైపు తిరుగుడి. |
| యేసును బట్టి మృతులలో నుండి పునరుత్థానము. అపొ. కార్య.4:2 | >>>>>>>>>>>>>>>>>>>>>>>>>>> | >>>>>>>>>>> |
| ఈ జీవమును గూర్చిన మాటలన్నియు. అపొ.కార్య. 5:20 | | |
| దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు అపొ. కార్య. 8:12.; 19:8; 28:23 | ఫిలిప్పు సువార్త చెప్పినందుకు వారు అతని యందు విశ్వాసముంచిరి. అపొ. కార్య. 8:12 | >>>>>>>>>>>>>>>>>>>>>>>>>>> |
| అన్యజనుల యెదుటను....... నా నామము భరించుటకు. అపొ. కార్య. 9:15 | >>>>>>>>>>>>>>>>>>>>>>>>>>> | >>>>>>>>>>>>>>>>>>>>>>>>>>> |
| మీరు ఈ వ్యర్థమైన వాటిని విడిచిపెట్టి.... జీవముగల దేవుని వైపు తిరుగవలెను. అపొ. కార్య. 14:15-17 | ప్రభువునందు విశ్వాసముంచుడి మీరు రక్షింపబడుదురు. | >>>>>>>>>>>>>>>>>>>>>>>>>>> |
| చెరసాల నాయకునికి సందేశము అపొ. కార్య. 16:31-33. | | |

| | |
|---|---|
| **నీటి బాప్తిస్మము.** అపొ. కార్య. 8.38 | వారి కన్నులు తెరువబడి, వెలుగులోనికిని, దేవుని వైపునకును తిరిగి. అపొ. కార్య. 26:18 |
| పాప క్షమాపణ కొరకు బాప్తిస్మము పొందుడి. | అతని వాక్యము అంగీకరించిన వారు సుమారు మూడువేలమంది. అపొ కార్య. 2:41 |
| అప్పుడు మీ పాపములు కడిగి వేయబడును >>>>>>> | ప్రభువు సముఖము నుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును. అపొ. కార్య. 3:19 |
| >>>>>>>>>>>>>>>>>>>>>>>>>>> | విశ్వసించిన వారందరును ఏక హృదయ మును ఏకాత్మయు గలవారైయుండిరి. అపొ. కార్య. 4:32 |
| పురుషులును, స్త్రీలును బాప్తిస్మము పొందిరి. 8:12 | వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి. అపొ. కార్య. 4:31; 5:32 |

| | |
|---|---|
| >>>>>>>>>>>>>>>>>>>>>>>>>>> | పౌలు మీద రాళ్ళురువ్వి అతడు చని పోయె ననుకొని పట్టణము వెలుపలికి అతనిని ఈడ్చిరి. అపొ. కార్య. 14:19 |
| అతడును అతని ఇంటి వారును బాప్తిస్మము పొందిరి >>>>>>>>>>> | సంతోషముతో నిండిరి. |

పై నివ్వబడిన చార్టు అపొస్తలుల కార్యములు నుండి నూతన జన్మ క్రమముపై పాఠమును బోధించుటకు సహాయకరముగా ఇవ్వబడినది. దయచేసి తరువాత పేజి చూడండి.

**దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను**

**ఈ చార్టు ఎలా రూపొందించబడినది.**

మొదటి వరుస. దయచేసి మొదటి లేఖనమైన అపొ. కార్య. 26:18 గమనించండి. మొదటి వరసలో శీర్షికగా కనిపించిన అదే ఐదవ వరుసలో శీర్షికగా కూడ కనిపిస్తుంది. చార్టులో మందపు గీతకు పైనున్నది శీర్షిక. చార్టులో కదలిక ఎడమ నుంచి కుడికి.

చార్టులో మొదటి వరుసలో కుడి ప్రక్కకు చదువవలెను. ఒక ప్రత్యేకమైన మాట మొదటి వరుస శీర్షికలో కనిపించినట్లయితే, ఆ మాట చార్టులో ఇతర వరుసలలో గమనించవచ్చును.

ఉదాహరణకు, అపొ. కార్య. 2:38లో మారుమనస్సు, బాప్తిస్మము అను మాటలను మనము కనుగొంటాము. నూతన జన్మ క్రమమునకు సంబంధించిన మాటలవుట వలన అవి వరుస క్రమములో జరిగినవి. అవి వాటి వాటి వరుసలలో ఎడమ నుంచి కుడికి ఇతర వరుసలలో ఉంచబడినవి. మొదట నాలుగు వరుసలలో ఏమి జరిగినదో దాని ఫలితమే ఐదవ వరుస.

విశ్వాసము, మారుమనస్సు మరియు బాప్తిస్మము అను మాటలు, ప్రతి మాట లూకా వాడిన చారిత్రక ఏర్పాటు సందర్భములో ఉపయోగించబడినవి. ఉదాహరణకు అపొ. కార్య. 8:36 యొక్క సందర్భములో ఐతియోపీయ నపుంసకుడు ఇంతకు ముందే విశ్వసించడము, మారుమనస్సు పొందడము అను క్రమమును జరిగించినాడు. దేవుని రాజ్యమును గూర్చి ఫిలిప్పు బోధలను అతడు విశ్వసించుట వలన అది జరిగినది. ఈ సందర్భము నిజమైతే, అతడు "ఇదిగో నీళ్ళు; నాకు బాప్తిస్మము ఇచ్చుటకు ఆటంకమేమి" అని అడిగినప్పుడు మార్పుచెందిన హృదయముతో తన విశ్వాసమునకు విధేయత చూపినట్లు మనకర్థమవుతుంది. అతని నూతన జన్మక్రమము చివరి అంశమునకు ఫిలిప్పు అతనికి సహాయపడినాడు. ఇద్దరును నీళ్ళలోకిదిగిరి అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను.

పాపులైన ప్రజలు జీవనియమమును అతిక్రమించిన వారుగా చిత్రీకరింపబడినారు (1 యోహాను 3:4). యుక్తవయస్కులైన ప్రజలు వారిలోనే "మానసిక న్యాయ స్థానము" కలిగివుండి, వారి మనస్సాక్షి దానిని అభ్యసించుటకు సరిపడ పరిపక్వత చెందినప్పుడు, తిరిగి జన్మింపవలసిన అవసరత సంభవిస్తుంది (రోమా 2:14,15). వారి మానసిక న్యాయస్థానంలోని సమావేశాలు, వారి జ్ఞాపకశక్తిలో నుండి మంచి చెడుల జాబితాను ఉపయోగించునట్లు చేస్తాయి. ఆది. 3:22; 1 కొరింథీ. 11:31; 2 కొరింథీ. 13:5 చూడండి.

వారి మనస్సాక్షులు పరిపక్వతకు సమీపించినప్పుడు మరియు చివరగా వారి మానసిక శక్తులలో అది వాస్తవమైనప్పుడు, దాని ఫలితము దోషారోపణ కలిగిన మనస్సాక్షి అవుతుంది. దోషారోపణ కలిగిన మనస్సాక్షి కేవలము యేసు రక్తము ద్వారా మాత్రమే శుద్ధిపరచబడుతుంది (హెబ్రీ. 9:9,14). పరిపక్వత చెందిన ఈ సందర్భములో ప్రతి వ్యక్తి ఈ చార్టులో చూపించిన విధముగా నూతన జన్మక్రమమును ప్రారంభించి ముగించవలసిన అవసరము ఉంది. "తిరిగి జన్మించుట" అను మాట యొక్క అక్షరా ర్థము "క్రొత్తగా లేక పైనుండి పుట్టుట."

శీర్షికలోని అపొ. కార్య. 26:18 లోని కదలిక సాతాను రాజ్యములోనుండి దేవుని రాజ్యములోనికి, అతను, ఆమె యేసుక్రీస్తు యొక్క సువార్త వినిన తరువాత పాపి యొక్క శక్తివంతమైన కదలికలో వారి మనస్సు, హృదయము, ప్రవర్తనతో క్రీస్తు ద్వారా దేవుని కృపలు ఎలా సహకరిస్తాయో ప్రతి వరుసలోని నూతన జన్మయొక్క క్రమము చూపిస్తుంది. మానవులను సృజించుటలో దేవుని ఉద్దేశము మరియు సిలువ యొక్క కృపలు రెండూ సువార్తలో చేరి ఉన్నాయి. మనము "ఆదామునందు" ఉండుటవలన కృప అవసరమైయున్నది.

పాపులు ఈ సువార్తను విని, వారి మనస్సులలో అర్థము చేసికొనిన దానిని నమ్మవచ్చును. దేవుడు వారిలో సృజించిన సహజ అవసరతల కొరకు ఈ సువార్త తృప్తని అందిస్తుందని కొందరు విశ్వాసముంచుటకు నిర్ణయించుకొనవచ్చును. వారి వ్యక్తిగత విశ్వాసమునకు వారు విధేయత చూపవలెనని నిర్ణయించుకొనవచ్చును (రోమా 1:2). ఆదామువలె నిబంధనను మీరినందుకు ఇది వారిని మారుమనస్సునకు నడిపిం చవచ్చును. క్రీస్తు రక్తము నందలి దేవుని నూతన నిబంధనను అంగీకరించుటకు వారు నిర్ణయించుకొనవచ్చును (హెబ్రీ. 8:10-12).

పై క్రమమంతయు ఒక విశ్వాసి యొక్క మనస్సు, హృదయములో సంభవిస్తుంది. వారి వ్యక్తిగత విశ్వాసము ఇప్పుడు వారి హృదయములు, మనస్సులో శక్తివంతమైన సంగతవుతుంది (హెబ్రీ 11:1). వారి మనస్సు ఇప్పుడు వారి చిత్తము పనిచేయుటకు బాధ్యత వహిస్తుంది (1 కొరింథీ 7:37). వారి పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందుట ద్వారా వారి నూతన జన్మక్రమమును సంపూర్తి చేయుటకు వారు సిద్ధపడి ఉంటారు (అపొ. కార్య. 22:16).

ఈ చార్టు సంఘ సభ్యుల కొరకు రూపొందించబడలేదు. సంఘ సభ్యులు తిరిగి జన్మింపని అతని, ఆమె పొరుగువారితో, స్నేహితులు లేక బంధువులతో దీనిని పంచుకొనుటకు ఈ చార్టు రూపొందించబడినది. ఇతర ప్రజలకు సువార్త ప్రకటించుటకు దీనిని ఒక సాధనముగా ఉపయోగించు కొనవచ్చును. 1 పేతురు 3:13-16 చూడండి. నీవు క్రైస్తవుడవు కాకపోయినట్లయితే, నీకు నీవు బోధించుకొనుటకు, బైబిలుతో పాటు ఈ చార్టును ఉపయోగించుకొనవలెను.

## చర్చకొరకైన ప్రశ్నలు

ఎ. **సాతాను యొక్క చీకటి రాజ్యమునందున్న ప్రజలకు ప్రకటింపబడిన సందేశము. ఈ చార్టు పదజాలమును మాత్రమే ఇస్తుంది. వేదాంతము, నీతి మరియు అభ్యాసము లోతైన అధ్యయనము నందు నేర్చుకొనవలసియున్నది. నీకు ఇప్పుడు ఏమి తెలిసినదో దాని ద్వారా క్రింది ప్రశ్నలకు జవాబివ్వబడుతుంది. మన మిగిలిన క్రైస్తవ జీవితములలో ఈ బోధలను గూర్చి క్రమముగా నేర్చుకొందుము.** మనము క్రీస్తు శిష్యులము.

1. యేసు దేవుని రాజ్యమును గూర్చి బోధించినాడు, పౌలు వెళ్లిన చోటలెల్ల అదే రాజ్యము గూర్చి బోధించినాడు. లోక రాజ్యములో ఉన్న వ్యక్తి తిరిగి జన్మించుటకు రాజ్యమును గూర్చి ఏమి తెలిసికొనవలసియున్నది?
2. దేవుని రాజ్యములో "ఈ జీవితము యొక్క పూర్తి కొలత" ఏమిటి?
3. విగ్రహారాధికులైన అన్యులు దేవుని గూర్చి తెలిసికొనవలసినదేమిటి?
4. పాపమునకు సంబంధించి క్రీస్తు సిలువను గూర్చి ఏమి బోధింపబడవలసి యున్నది?

బి. **నమ్మిక, విశ్వాసమై, మారుమనస్సు, బాప్తిస్మమునకు నడిపిస్తుంది.** నేర్చుకొను క్రమము గ్రహింపు (మనస్సు) నుండి మార్పుచెందు (హృదయము) టకు కదులు తుంది. అనగా సందేశము యొక్క సారాంశమును మన మనస్సులలో అర్థము చేసికొని దానిని నమ్ముటకు నిర్ణయించుకొనవలెను. మన సహజ అవసరతలలో ఒకటి లేక ఎక్కువ అవసరతలకు అది ఎలా తృప్తి కలిగిస్తుందో మనము చూడక పోయినట్లయితే, మనమర్థము చేసికొన్నదానిలో మనము విశ్వాసము కలిగి యుండము. ఒకసారి మనము విశ్వాసమును అభివృద్ధి చేసికొన్నట్లయితే, మన ప్రవర్తన అభ్యాసము ప్రారంభమవుతుంది. మన మనస్సులు హృదయములలో మనము అంతర్గతము చేసికొనిన దానిని బట్టి మనము క్రియ జరిగిస్తాము.

1. పెంతెకొస్తు నాడు యూదులు "మేమేమి చేయవలెను?" అని అడిగినప్పుడు, బోధింపబడిన దానిని గూర్చి అదేమి సూచిస్తుంది?
2. వారి ప్రశ్నకు జవాబుగా, వారేమి చేయవలెనని చెప్పబడినది?
3. వారడిగినదానికి వారి మారుమనస్సు ఎలా సంబంధించినది?
4. బాప్తిస్మము కొరకు పేతురు ద్వారా ఇవ్వబడిన కారణమేమిటి? రోమా 6:3-11లో విశ్వాసులైన మార్పు చెందిన పాపులకొరకు నీటి బాప్తిస్మములో ఏమి జరుగుతుందో పౌలు యొక్క వివరణను చూడండి. పౌలు ఏమి బోధించినాడో దానికి విధేయత కలిగి ఉన్నాడు ( అపొ. కార్య. 22:16).
5. పెంతెకొస్తు రోజున వారి ప్రశ్నకు పేతురు జవాబు ఎక్కడ నుండి పొందినాడు?
6. సమరయలో ఫిలిప్పు దేవుని రాజ్యమును బోధించినప్పుడు కొంతమంది నమ్మి బాప్తిస్మము పొందినారు. వారి నమ్మిక స్థితికి మరియు వారి ప్రవర్తన స్థాయికి మధ్య ఏమి జరుగుతుంది?
7. ప్రభువునందు విశ్వాసముంచుము అప్పుడు నీవు రక్షింపబడుదువు అని చెరసాల నాయకునికి చెప్పబడినది. అతడెందుకు బాప్తిస్మము పొందినాడు?

సి. నూతన జన్మ క్రమము ద్వారా వెళ్ళిన ప్రజలు చీకటి నుండి వెలుగులోనికి తిరిగి నారు. **వారు సాతాను రాజ్యములో నుండి వారికి బోధింపబడిన రాజ్యములోనికి తిరిగినారు.**

వారి నూతన జన్మలో నేర్చుకొనుటలో ఉన్న మూడు దశలూ చేరి యున్నవి (యోహాను 3:3-8).

1. అపొస్తలుల కార్యములలో ప్రజలు క్రైస్తవులు అయిన చోట, ప్రతి వ్యక్తిగత వృత్తాంతములో మూడు నేర్చుకొను స్థాయిలలో ఏమి జరిగినదో దానిని గూర్చిన వివరములు లూకా ఇవ్వలేదు. తిరిగి జన్మించుటలో బోధకులు వివిధ పద్ధతులు బోధించినారని దీని అర్థమా? నేర్చుకొను అభ్యాసము యొక్క గురిని ఛేదించుటకు, నేర్చుకొను ఒక దశను తప్పించవచ్చును?
2. బాప్తిస్మము పాపికి ఒక గురియైయున్నదా?
3. నూతనజన్మ క్రమమంతటి ద్వారా వెళ్ళుట ఒక శిశువుకు సాధ్యమా?
4. ఎప్పుడు ప్రభువు సముఖము నుండి "విశ్రాంతి కాలములు" వచ్చును?
5. వారి పాప క్షమాపణ కొరకు బాప్తిస్మముపొందని వ్యక్తులు, వారితో పరిశుద్ధాత్మ సహవాసముకలిగియుండుటకు ఎదురు చూడవచ్చునా?
6. చెరసాలనాయకుడు అతని ఇంటివారు ఎప్పుడు ఆనందముతో నింపబడ్డారు?